

# అక్షరార్చన
# AKSHARARCHANA






## 10.త్రిజట స్వప్నం – పాఠ్య ప్రణాళిక

పాఠంపేరు: త్రిజటస్వప్నం

తరగతి: 6 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 12

N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

ID.NO:0718450

### సాధించాల్సిన సామార్థ్యాలు:-

**అ) అవగాహన – ప్రతిస్పందన**

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని పద్యాలను భావ,రాగయుక్తంగా చదివి,భావాలను సొంతమాటల్లో చెప్పించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని పద్యాలు సమగ్రంగా అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

III.స్వీయరచన: పద్యభావాలను అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: పద్యభావాల ఆధారంగా నేర్చుకున్న త్రిజట స్వప్న వృత్తాంతాన్ని, సీత పడుతున్న కష్టాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తారు.

**ఇ) భాషాంశాలు**

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: సవర్ణ దీర్ఘసంధి, సంయుక్త వాక్యాల నియోజనాలను పూర్తిచేస్తారు. – సవర్ణదీర్ఘ సంధి గురించి తెలుసుకోవడం. ప్రశ్నార్థక,ఆశ్చర్యార్థక వాక్యాల నియోజనాలను పూర్తిచేస్తారు.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

సకల సద్గుణ రాశి,పరమ సాధ్వి, గొప్ప తేజస్సు కలిగినది సీతాదేవి.అలాంటి మహాసాధ్విని రావణాసురుడు అపహరించి అశోకవనంలో శింశుపావృక్షం కింద బంధించి,తనకు అనుకూలంగా సీత మనసును మార్చమని రాక్షసస్త్రీలచే బాధింపజేస్తాడు. చివరకు చంపుతామని భయపెట్టారు. ఆ సమయంలో అంతవరకు నిదురించిన త్రిజట మేల్కొంది. తనకు వచ్చిన కలను గురించి కాపలాగా ఉన్న తోటి రాక్షస స్త్రీలతో చెప్పింది. అశోకవనంలో ఉన్న సీతకు త్రిజట చెప్పే ఓదార్పు మాటలే విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : చంపూ కావ్యం. తెలుగు కవిత్వ రచనలో ఒక విధానం. పూర్వం సాహిత్య రచన అంతా పద్యరూపంలోనే సాగేది.

** ప్రాచీన పద్య ఛందస్సు ను అనుసరించి రచించిన తెలుగు పద్యాలు వృత్తం,జాతి,ఉపజాతులు అని 3 విధాలు**

పద్య గద్య మిశ్రితం అయిన కావ్యాన్ని చంపూ కావ్యం అంటారు.

ఆ) ఆధారం : కవయిత్రి 'మొల్ల' రాసిన రామాయణంలోని సుందరకాండ లోనిది. .

ఇ) ప్రత్యేకత : రామాయణం విశిష్టత తెలుసుకుంటారు. కేవలం రచనలు పురుషులు మాత్రమే కాదు స్త్రీలు కూడా చేయగలరని తెలుసుకోవడం. రామాయణాలు ఎవరెవరు రాశారో తెలుసుకుంటారు. ఆపదలో ఉన్నవారికి చేతనైనంత సహాయం చేయలేకపోయినా, మాట సహాయమైన చేసి వారి బాధలకు ఓదార్పు కలిగించే లక్షణాన్ని పొందుతారు.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశంలోని పద్యాలను భావంతో ,రాగంతో పాడగలగడం.

2. పద్యాలలోని భావాన్ని గ్రహించి కష్టాలలో ఉన్నవారికి ఎలా ధైర్యంచెప్పి ఓదార్చాలో నేర్చుకుంటారు.

3. పాఠంలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగింపజేయడం, సవర్ణదీర్ఘ సంధి,సంయుక్తవాక్యాలు,ప్రశ్నార్థక,ఆశ్చర్యార్థక వాక్యాలు గురించి తెలుసుకోవడం.

4. రామాయణాన్ని చదివితీరాలి అనే ఆసక్తిని వారిలో కలిగించడం .

ఉ). పరిశీలనా గ్రంథాలు: కవయిత్రి మొల్ల రాసిన రామాయణంలోని సుందరకాండ, తెలుగుబాట -6. తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం.<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>సమాజంలో చాలమంది కష్టాలలో ఉన్నవారిని ఓదార్చడం మానేసి వారిని సూటిపోటిమాటలతో హింసిస్తుంటారు. అది మంచి లక్షణం కాదు. ఆపదలో ఉన్నవారికి కనీసం ఓదార్పు మాటలతోనైనా ధైర్యం చెప్పాలనిచెప్తూ *శీర్షికా ప్రకటనం నల్లబల్లపై గావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*పద్య ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>**త్రిజట స్వప్నం**<br><br>'పద్య గద్య మిశ్రితం అయిన కావ్యాన్ని చంపూ కావ్యం అంటారు.' | 1. చిత్రం లో ఎవరెవరు ఉన్నారు?<br>2. పాప ఎందుకు బాధపడుతుంది?<br>3. అన్నయ్య చెల్లికి ఎలాంటి మాటలు చెబుతున్నాడు?<br><br>*మీకు తెలిసిన రామాయణ కవుల పేర్లను తెల్పండి.<br>*కష్టాలలో ఉన్నవారికి మీరెలాంటి సహాయం చేశారో రాయండి? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | **1 &2 వ పద్యాలు.**<br>1 కలగంటిన్ వినుదింతులార!<br>...............<br>గొనిపోవన్ మిన్నకే నిప్పుడు.<br><br>2. సుద్దాత్ముడైన .............<br>........వేదసిద్ధాంతముగాగన్.<br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* పాఠంలోని బొమ్మల ఆధారంగా విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | 1 వ పద్య భావం<br>ఓ స్త్రీలారా! వినండి. నేను కన్న కలలో ఈ లంకాద్వీపం సముద్రం లో మునిగిపోయినట్లు , మన ప్రభువు రత్న కిరీటం నేలమీద పడినట్లు, రాముడు ఆనందంతో మదించిన ఏనుగునెక్కి , ప్రకాశిస్తున్న కాంతితో సీతను తీసుకెళ్తున్నాడని త్రిజట చెప్పింది.<br>2 వ పద్య భావం<br>రాముడు పవిత్రమైన మనస్సు కలవాడు. సీత పవిత్రమైన స్వభావం కలది. కాబట్టే నాకు కలలో శుభం కలిగించే దృశ్యాలు కనిపించాయి. ఇది నమ్మండి.<br>అర్థాలు.<br>ఇంతి=స్త్రీ, స్వప్నము= కల, అబ్ధి=సముద్రం | 1. త్రిజట ఎవరు?<br>జ) రావణుని తమ్ములలో ఒకరైన విభీషణుని కూతురు.<br>2. సీతారాములు ఎలాంటివారు?<br>జ) పవిత్రమైన మనస్సు, పవిత్రమైన స్వభావం కలవారు<br>అర్థాలు<br>1.శుంబత్ = ప్రకాశించు<br>2.విలసిల్లు = ప్రకాశించు<br>ఎలిమి =ఉత్సాహం (సొంత వాక్యం వ్రాయండి)<br>* నాకోసం మానాన్న మిఠాయిలు కొన్నాడని నాకు చాలా ఎలిమి కలిగింది.<br><br>**ఇంటి పని**<br>1. త్రిజట స్వభావాన్ని తెల్పండి.<br>2. మీకు వచ్చిన మంచి కలను గూర్చి రాయండి |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ<br>పీరియడ్ | **3 &4 వ పద్యాలు.**<br>కావున నిక్కోమలియెడ .........<br>......మనకు దిక్కగు మీ దన్<br><br>అని చెప్పి మఱియును<br><br>అమ్మా వెఱవకు ................<br>.....................మఱవక కరుణన్. | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -**<br>**అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను |  | 1.రాక్షసులతో త్రిజట ఎలా మాట్లాడవద్దని చెప్పింది?<br>జ) కఠినంగా మాట్లాడవద్దని.<br>2. త్రిజట సీతాదేవితో ఇంకా ఏమన్నది?<br>జ) అమ్మా1 భయపడవ్వద్దు.నీ భర్త త్వరలో నిన్ను తప్పక తీసుకవెళ్తాడు. సంతోషంగా వుండు.<br>**అర్థాలు**<br>1.ఉక్తులు = మాటలు<br>2.దిక్కు = ఆధారం<br>దిక్కు =........,.......... (రెండు అర్థాలు వ్రాయండి)<br>* దిక్కు=వైపు,ఆధారం.<br><br>**ఇంటి పని**<br>1. త్రిజట సీతమ్మకు చెప్పిన విషయాలు ఏమిటి?<br>2. సీతవలన ఎవరు రక్షింపబడతారు? |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ పీరియడ్ | 5&6 పద్యాలు<br>5. అనుచు ధనిజ కాంత...............<br>........... మానుజ భాష బలికే .<br>6.ఉన్నాడు లెస్స .................<br>.............నమ్ము ముర్వీతనయ.<br><br> | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని పద్యాన్ని క్రమాన్ని అనుసరించి రాగ,భావయుక్తంగా పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పద్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | **5 వ పద్య భావం**<br>రాక్షస స్త్రీలు దూరంగా జరిగి నిద్ర పోయారు. సీత తనకు సమీపంలో రక్షించేవారు ఎవరూ లేరనే భావంతో దుఃఖించింది. అప్పుడు ఆంజనేయుడు మానవ భాషలో ఇలా పలికాడు.<br>**6 వ పద్య భావం**<br>ఓ సీతమ్మా! శ్రేష్ఠుడైన రాముడు నిన్ను రక్షించడానికి ఉన్నాడు.ఇప్పుడే వానరులతో కలిసి తగిన మార్గంలో వస్తాడు. నిన్ను తీసుకొని వెళ్తాడు. ఇది నిజం.<br> | 1సీత ఎందుకు దుఃఖించింది?<br>జ) తనను రక్షించేవారు ఎవరులేరని.<br>2. సీతకు ఎవరూ కనిపించారు?<br>జ)ఆంజనేయుడు.<br>**అర్థాలు**<br>1.ఆడకుడు = మాట్లాడకండి<br>2.పవనసుతుడు= వాయుదేవుని కుమారుడైన హనుమంతుడు<br>రాఘవుడు=రాముడు (సొంత వాక్యం వ్రాయండి)<br>* శ్రీరాముడు పితృవాక్య పాలకుడు<br>**ఇంటి పని**<br>1. ఆంజనేయుడు సీతతో ఏమని పలికాడు?<br>2. ఉర్వీతనయ అని సీతను ఎందుకంటారు? |

# 3వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ పీరియడ్ | కవయిత్రి పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>* బొమ్మల ఆధారంగా కవయిత్రి ఎవరో గుర్తించి చెప్పమంటాను<br>**కవయిత్రి పరిచయం-చదివించుట - వివరణ**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కవి గురించి పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ కవయిత్రి గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | నల్లబల్ల, పాఠ్యపుస్తకం, చార్టు<br><br>కవయిత్రిపేరు : ఆతుకూరి మొల్ల<br>కాలం: 16 వ శతాబ్దం<br>జన్మస్థలం: కడప జిల్లాలోని గోపవరం<br>రచనలు: రామాయణం<br>విశేషాంశాలు:871 పద్య గద్యాలు ఉన్న ఈ రచన తనకుచిరకీర్తిని తెచ్చిపెట్టాయి. | <br>**ఇంటి పని**<br>ఈ పాఠ్యభాగ కవయిత్రి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | త్రిజట- ఇంతి - ద్వీపము- హనుమంతుడు– రావణేశ్వరుడు –శుభసూచకం మొ.వి.<br>**ఇంటి పని**<br>తప్పులుగా రాసిన పదాలను సాధన చేసి మరలా రాయండి<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 5వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్ధ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠం అర్థం చేసుకోవడం, పద్యపాదాల అవగాహన, ప్రత్యేక పదాల అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పద్యాలలోని నీతులుతెలుసుకోవడంలో ,పద్యపఠనం లో విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ప్రశ్నించి గ్రహిస్తాను.<br>3.పాఠంలోని పద్యాలను రాగంతో భావానికి తగినవిధంగా పాడిస్తాను.<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.అపరిచిత పద్యాన్ని చదివించి దానిపై ప్రశ్నించడం ద్వారా వారి అవగానాశక్తిని తెలుసుకొంటాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,చార్టు<br><br> | 1.పాఠంలోని పద్యాల భావం సొంతమాటల్లో చెప్పండి.<br>2.త్రిజటకు లంకను గూర్చి వచ్చిన కల ఏమిటి?<br>3.పాఠ్యభాగ నేపధ్యం రాయండి.<br><br>**అపరిచిత పద్య ప్రశ్నలు**<br>1.తనవారు అంటే ఎవరు?<br>..............................................<br>2.జగడం అంటే ఏమిటి?<br>.....................................<br>3.ఈ పద్యం ఏ శతకంలోనిది?<br>....................................................<br>4.మనిషి ఎక్కడెక్కడ నివశించ కూడదు?<br>..............................................<br><br>**ఇంటి పని**<br>నీకు తెలిసిన సుమతీశతక పద్యాలు 4 రాయుము. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం | **ఇంటి పని**<br>1.త్రిజట తోటి రాక్షస స్త్రీలతో సీతాదేవిపట్ల ఎలా నడచుకోవాలని చెప్పింది?<br>2. కవయిత్రి మొల్ల గురించి రాయండి.<br>3.తనను రక్షించే వారు లేరని బాధపడుతున్న సీతాదేవిని హనుమంతుడు ఏమని ఓదార్చాడు?<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౭ వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు- సృజనాత్మకత**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.సృజనాత్మకంగా,వ్యక్తిగతంగా సొంతశైలిలో లేఖను రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>౯.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**సృజనాత్మకత అంశం:**<br>కింది లేఖను రాయండి.<br>రాష్ట్రస్థాయి ఆటలపోటీలకు ఎన్నికై గెలుపుగురించి ఆందోళన చెందుతున్న మీ మిత్రునికి ధైర్యం చెప్తూ లేఖ రాయండి | **ఇంటి పని**<br>1.త్రిజటకు తన కలలో వచ్చిన అంశాలను తోటివారితో ఎలా వివరించిందో మీ సొంతమాటల్లో రాయండి.<br>2.త్రిజట సీతను ఎలా ఓదార్చింది? ఆ తరువాత ఏం జరిగిందో వివరించండి?.<br>3. రాష్ట్రస్థాయి ఆటలపోటీలకు ఎన్నికై గెలుపుగురించి ఆందోళన చెందుతున్న మీ మిత్రునికి ధైర్యం చెప్తూ లేఖ రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 7వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1. ఆ చెట్టు కింద ఉన్న ఇంతి సీతాదేవి<br>ఇంతి = స్త్రీ<br>మనం స్త్రీలను గౌరవించాలి.<br>**పర్యాయ పదాలు**<br>భూమిపై మనం నివశిస్తున్నాం<br>ఈ ధరణిలో అనేకప్రాణులున్నాయి<br>ఉ) భూమి - ధరణి<br>**ప్రకృతి – వికృతి**<br>భాష - బాస | **ఇంటి పని**<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1. ఈ ఉర్వి పై మనమంతా నివశిస్తున్నాము<br>.............................................................<br>2. రావణుని తలపై ఉన్న కోటీరం నేలపై పడింది.<br>.............................................................<br>3.సీతాదేవి భర్త అయిన రాఘువుడు వస్తాడు.<br>.............................................................<br>*కింది వాక్యాలలో సమానార్థక పదాలు గుర్తించండి<br>1.సీతను చూడగానే హనుమంతుడు సంతోషించాడు ,<br>2.శ్రీరాముని గురించి వినగానే సీత మనస్సు ఎలిమితో పొంగిపోయింది.<br>3.గురువు చెప్పిన మాట వినాలి.ఆ ఉక్తి మనకు మేలు చేస్తుంది.<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>భాష, అమ్మ, నిద్ర, బాస, అంబ, నిదుర<br>ప్రకృతి – వికృతి<br>1................ - ...................<br>2................ - ..................... |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br>**సామర్థ్యాల సాధన – భాషాంశాలు – సవర్ణదీర్ఘసంధి – సంయుక్తవాక్యాలు**<br>1.సంధి, సమాసం,సంయుక్త వాక్యం గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.పదాలు విడదీసి సంధులను గుర్తింపజేస్తాను..<br>3.సంధి నియమాలు/సందర్భాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా సంధి నియమాలను అవగాహనను కల్పిస్తాను..<br>* సవర్ణదీర్ఘ సంధిని పరిచయం చేస్తాను<br>5.సంధి జరిగినప్పుడు కలిగే మార్పులను ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. సంయుక్త వాక్యాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | **సవర్ణదీర్ఘసంధి**<br><br><br><br><br>**సవర్ణదీర్ఘసంధి సూత్రము**<br>అ,ఇ,ఉ,ఋ లకు సవర్ణాచ్చులు పరమైనప్పుడు వానికి దీర్ఘము ఏకాదేశమగును.<br>ఉదా: దేవ+ఆలయము=దేవాలయము<br>(వ్+అ)+అ= ఆ ⟶ (దీర్ఘము) | **ఇంటి పని**<br>***కింది ఖాళీలను పూరించండి.**<br>శుద్ధాత్ముడు= శుద్ధ+ఆత్ముడు<br>రామాలయం=.........+...........<br>రవీంద్రుడు=రవి+ఇంద్రుడు<br>కవీంద్రుడు=........+..............<br>భానూదయం=భాను+ఉదయం<br>గురూపదేశం=..........+...........<br>పితౄణం=పితృ+ఋణం<br>మాతౄణం=..........+............<br>***కింది పదాలను విడదీయండి.**<br>విద్యార్థి=విద్యా+అర్థి=(అ+అ=ఆ)<br>కవీశ్వరుడు=.......+.......=( )<br>కోటీశ్వరుడు=.......+......=( )<br>వధూపేతుడు=.....+......=( )<br>దేవాలయం =.......+......=( )<br>***కింది వాక్యాలను సంయుక్తవాక్యాలుగా మార్చి రాయండి.**<br>సీతకు ఆనందం కలిగింది,రాముడికి ఆనందం కలిగింది<br>..........................................<br>త్రిజట బాధపడింది.ద్విజట బాధపడింది.<br>.........................................................<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు – వాక్య బేధాలు**<br>*సామాన్య-సంశ్లిష్ట వాక్యాలను సింహావలోకనం చేస్తాను.<br>1.వాక్యాలు అంటే ఏమిటో తెల్పుతాను.<br>2.వాక్యంలోని రకాలను తెలియజేస్తాను.<br>3.ప్రశ్నార్థక,ఆశ్చర్యార్థక వాక్యాల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా వాక్య నియమాల పట్ల అవగాహనను కల్పిస్తాను..<br>5.వాక్యాలను ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియొక్క అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br>వాక్యాలురకాలు<br>1.ఆశ్చర్యార్థక 2.విద్యార్థక 3.నిషేదార్థక<br>4.ప్రశ్నార్థక 5.హేత్వర్థక 6.సందేహార్థక<br>7.ఆశీర్వాద్యర్థక 8.ప్రార్థనార్థక<br>9.అనుమత్యర్థక 10.సామర్ద్యార్థక<br><br>1. ప్రశ్నార్థకవాక్యం:వాక్యంలో ప్రశ్నను సూచించే అర్థం ఉంటే దానిని ప్రశ్నార్థకవాక్యమంటారు.<br>ఉదా: త్రిజట ఏం మాట్లాడుతుంది?<br>సీత ఎందుకు బాధపడింది?<br>2. ఆశ్చర్యార్థకవాక్యం: వాక్యంలో ఏదైనా ఆశ్చర్యం కలిగించే అర్థం వచ్చినట్లైతే దాన్ని ఆశ్చర్యార్థక వాక్యం అంటారు.<br>ఉదా: ఆహా! ఎంత బాగుందో!<br>ఔరా!సీతారాముల రథం ఎంత ముచ్చటగా ఉందో! | **ఇంటి పని:**<br>1. ప్రశ్నార్థక వాక్యం అంటే ఏమిటి ?<br>ఉదాహరణలు రాయండి.<br>2. ఆశ్చర్యార్థక వాక్యం అంటే ఏమిటి ?<br>ఉదాహరణలు రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| **** | నేనివి చేయగలనా? | <u>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన</u><br><br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.




(మాకు తెలిసినంత విజ్ఞానంతో తయారు చేసినది. ఇదియే ప్రామాణికం కాదు)

* మీ విలువైన సలహాలు, సూచనలను అందించగలరని మనవి.

- అక్షరార్చన.కామ్